www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 23 ఏప్రిల్ 2025

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - రామచంద్రపురం


పనులు ప్రారంభిస్తున్న మంత్రి సుభాష్

కె.గంగవరం మండలంలోని బాలంతరం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ చట్టం నిధులు రూ 9.96 లక్షలతో మంచినీటి చెరువు అభివృద్ధి పనులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో కూలీలకు పనులు కల్పించేందుకు, మంచి నీటి చెరువుల అభివృద్ధికి అమృత్ సరోవర్ పథకం పేరుతో కేంద్రం నిధులు కేటాయించిందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మేడిశెట్టి రవికుమార్, మండల అధ్యక్షులు వంపన నాగమణి, మల్లిపూడి బుజ్జి, ఎండిపి. ఎన్.శ్రీనివాస్, ఎపిజిఎస్ ఎపిఒ కాలా గణపతి, వివిధ శాఖల అధికారులు, టిడిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్రీకృత విజ్ఞాన కేంద్రంగా నన్నయ

వ్యవస్థాపక దినోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి - రాజానగరం

కేంద్రీకృత విజ్ఞాన కేంద్రంగా నన్నయ యూనివర్సిటీ నిలుస్తుందని పలువురు వక్తలు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం 19వ వ్యవస్థాపక దినోత్సవాన్ని యూనివర్సిటీలోని ఎన్‌టిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విసి ఎస్.ప్రసన్నశ్రీ, ఆదాయ పన్ను శాఖ అడిషనల్ కమిషనర్ డాక్టర్ ఎం.మోహన్‌బాబు, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య కెవి.స్వామి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ విద్యార్థి కేంద్రీకృత, సమ్మిళిత క్యాంపస్ వాతావరణాన్ని నిర్మించడంలో గణనీయమైన పురోగతిని సాధించామన్నారు. యూనివర్సిటీలో మౌలిక సదుపాయాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయన్నారు. విద్యార్థులు నేర్చుకోవడానికి, ఎదగడానికి, అభివృద్ధి చెందడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడానికి విశ్వవిద్యాలయం పని చేస్తున్నామన్నారు. జాతీయ విద్యా విధానాన్ని అర్థవంతంగా అమలు చేయడం ప్రధాన లక్ష్యాల్లో ఒకటి అన్నారు. విశ్వవిద్యాలయాన్ని ఒక శక్తివంతమైన, విద్యార్థి-కేంద్రీకృత విజ్ఞాన కేంద్రంగా నన్నయ వర్సిటీని మార్చుతామన్నారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ తనిఖీల ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. కళాశాలల ఉత్తమ అభ్యాసాలు ప్రశంసిస్తామని, ఏవైనా అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మోడల్ మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీగా నిలిపేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.



విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన


కార్యక్రమాని హాజరైన విసి, ముఖ్యఅతిథులు

ఆదాయ పన్ను శాఖ అడిషనల్ కమిషనర్ డాక్టర్ ఎం.మోహన్‌బాబు మాట్లాడుతూ యూనివర్సిటీ లక్ష్యం అకడమిక్ ఎక్స్‌లెన్స్ సాధించడం, పరిశోధనలను ప్రోత్సహించడం సమాజంలో నిమగ్నమవ్వడం అన్నారు. "సర్వత్ర విద్యా వర్ధతే ప్రజా" అనే నినాదాన్ని నిలబెట్టుకోవడం ద్వారా ప్రజల సుసంపన్నతకు దారితీస్తుందన్నారు. ఏడాది 2.01 బిలియన్ టన్నుల మున్సిపల్ ఘన వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని తెలిపారు. 13 మిలియన్ హెక్టార్ల అటవీ ప్రాంతం తరగి పోతుందన్నారు. మానవ కార్యకలాపాల వల్ల 1 మిలియన్ జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వం ప్రకృతికి అనుగుణంగా జీవించడంపై ఉద్ఘాటించడం ద్వారా ఎర్త్ డే వేడుకలను ప్రేరేపిస్తుందన్నారు. నీటి సంరక్షణ, స్థిరమైన వ్యవసాయం, పునరుత్పాదక ఇంధన ప్రయత్నాలు, కమ్యూనిటీ కార్యక్రమాలు, అలాగే పర్యావరణ అవగాహన, స్థిరత్వాన్ని ప్రోత్సహించే సాంస్కృతిక కార్యక్రమాలు భూమిని రక్షించడానికి, మనం స్థిరమైన పద్ధతులను అనుసరించాలన్నారు. మానవులంతా పర్యావరణ హితంగా జీవించాలన్నారు. అనంతరం ముఖ్యఅతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. యూనివర్సిటీ కూచిపూడి డిప్లమా విద్యార్థుల ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఇంటర్నేషనల్ బీట్ బాక్సింగ్ వాయిస్ ప్లేయర్ రమేష్ తన గొంతుతో విభిన్న వాయిద్య శబ్దాలను చేస్తూ చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచింది. అనంతరం వివిధ పోటీల్లో విజేతలను పతకాలను, సర్టిఫికెట్లను అందించారు. తొలుత ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఆవరణలో అతిథులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వెలి కారకులపై కేసు నమోదు చేయాలి

కెవిపిఎస్, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం


మృతుడు సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కెవిపిఎస్ ప్రజాసంఘాల నాయకులు

పి.గన్నవరం నియోజకవర్గం మల్లం గ్రామంలో దళితుల వెలివేతకు కారణమైన వారిపై కేసు నమోదుచేయాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 16న మల్లం గ్రామంలో అగ్రవర్ణానికి చెందిన వారి ఇంటి దగ్గర కరెంటు పని చేస్తూ విద్యుత్‌ఘాతానికి గురై పల్లపు సురేష్ అనే వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే. పల్లపు సురేష్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ మల్లం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద దళితులు ధర్నా కూడా చేశారు. అయితే తాము చేయని తప్పుకి నష్టపరిహారం ఎందుకు చెల్లించాలంటూ అగ్రవర్ణాల పెద్దలు సమావేశమయ్యారు. దళితులను దూరం పెట్టాలని నిర్ణయించారు. వారికి ఏ విధమైన వస్తువులను విక్రయించరాదంటూ అగ్రవర్ణాలు తీర్మానించారు. ఈ విషయం పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకుంటామని వ్యాపారులకు హెచ్చరించారు. దీంతో దళితులకు ఏ విధమైన వస్తువులను, తినుబండారాలను అమ్మకూడదని షాపుల యజమానులు అమానుషంగా ప్రవర్తించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన దళిత ప్రజాసంఘాల నాయకులు మంగళవారం మల్లం గ్రామంలో పర్యటించారు. వేలివేతకు పాల్పడిన వారి పై చర్యలు తీసుకోకుండా దళితుల ఆత్మ గౌరవం భంగం కలిగే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. వెలివేతకు కారణం అయిన అగ్రవర్ణ వ్యక్తులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు ఎందుకు నమోదు చేయలేదన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం లో జరిగిన ఘటన కు బాధ్యత వహిస్తూ తక్షణమే డిప్యూటీ సిఎం పదవి కి రాజీనామా చేయాలని బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ డిమాండ్ చేశారు. చనిపోయిన పల్లపు సురేష్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసి, విసికె అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి మెండి డేవిడ్ అంబేద్కర్, బిఎస్‌పి నాయకులు పెయ్యాల ప్రతాప్, పిడిఎస్‌యు నాయకులు సాపే రమేష్ పాల్గొన్నారు.

బిసి ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - రాజోలు

మండల బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. అప్పారి దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు గుబ్బల మురళీ కష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్కా వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కారాడి వెంకటనరసింహారాజ ఎన్నిక పరిశీలకులుగా వ్యవహారించారు. రాజోలు మండల బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా బిళ్ళ రాచయ్య, అధ్యక్షులుగా దొంగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా రేవు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా గుబ్బల సత్యనారాయణ, టి.శ్రీనివాస చక్రవర్తి, ఆర్థిక కార్యదర్శిగా దొమ్మేటి శ్రీనివాస్, గౌరవ సలహా దారులుగా బి.బహష్పతి, ఎం.నరసింహారావు, ఎన్..పుల్లయ్య, ఎ.దుర్గాప్రసాద్, జిల్లా కౌన్సెలర్‌గా, కట్టా జగన్మోహనరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. ఈ కార్యక్రమంలో పితాని వెంకటేశ్వరరావు ఎ.రవికుమార్, కె.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు

మెరుగైన విద్యను అందించడమే లక్ష్యం

ఎంఎల్ఎ సత్యానందరావు

ప్రజాశక్తి - రావులపాలెం

విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అన్నారు. రావులపాడు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే, ఎన్‌రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ గెడ్డం త్రిమూర్తులు, ఎంఇఒ నాగకుమార్, శ్రీనివాస్ రాజు, సర్పంచ్ సత్యదేవి, మట్టా బాబ్జి, దిడ్ల కిషోర్, మాజీ సర్పంచ్ వెంకన్న, పెచ్చేటి చిన్న నాగార్జున, పాఠశాల హెచ్‌ఎం సునీత, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


రావులపాడు ఉన్నత పాఠశాల గ్రాడ్యుయేషన్‌డే లో పాల్గొన్న ఎంఎల్ఎ


స్త్రీ శక్తి భవనంలో శిక్షణలో పాల్గొన్న మహిళలు

కుట్టు శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి

ప్రజాశక్తి - ఆలమూరు

మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ద్వారా సాధ్యమవుతుందని ఆపరేటర్లు పెయ్యల కనకదుర్గ, చల్లా సత్యసాయి కుమారి అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో పలువురు మహిళలు హాజరు కాగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణను వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల నుండి సుమారుగా 130 మంది మహిళలు హాజరవుతున్నారు. అందుకు వారిని వివిధ టీములుగా విభజించి శిక్షణ కాలం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు 90 రోజులు పాటు ఈ శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్ తో పాటుగా, ప్రోత్సాహంగా ఉచిత కుట్టు మిషన్లు ప్రభుత్వం అందజేయనున్నట్లు వారు తెలిపారు. దీంతో మహిళలు ఊహించిన దానికంటే అధిక సంఖ్యలో శిక్షణలో పాల్గొంటున్నారని వారు తెలిపారు. మహిళలు మాట్లాడుతూ ఆర్థికంగా బలో పేతం కావడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయో గపడు తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

వన్నెచింతలపూడి గ్రామంలో ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పిఎసిఎస్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.అనంతరం క్షత్రియ కల్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ చేశారు. పశుసంవర్ధక శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ కృత్రిమ గర్భధారణ లేగ దూడల ప్రదర్శనను తిలకించారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు,గ్రామ సర్పంచ్ నక్కా రాజారత్న నాగమణి, నడింపల్లి అర్జున్ వర్మ, నడింపల్లి రాంబాబురాజు, దంతులూరి వాసురాజు, అలాటి బాల యోగి, పరమట రాంప్రసాద్, పరమట చిట్టిబాబు, కూటమి నాయకులు,


వన్నె చింతలపూడిలో ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు

ప్రమాద బీమా మంజూరు పత్రం అందజేత

ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన పాలగుమ్మి గ్రామానికి చెందిన బొక్కా రవికుమార్ కుటుంబ సభ్యులకు టిడిపి ప్రమాద బీమా రూ. 5 లక్షలకు చెందిన మంజూరు పత్రాలను ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి, దంగేటి వెంకటేశ్వరరావు, బి.శ్రీరామమూర్తి, కుడిపూడి వెంకటేశ్వరరావు, చంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

ముంగండ హైస్కూల్ హెచ్‌ఎంను బదిలీ చేయాలి

ఆమరణ నిరాహార దీక్ష చేసిన సర్పంచ్, విద్యార్థుల తల్లిదండ్రులు

ప్రజాశక్తి - మామిడికుదురు


దీక్ష చేస్తున్న వారితో మాట్లాడుతున్న డివైఎస్‌పి, ఎంఇఒ, ఎస్ఐ

పి.గన్నవరం మండలం ముంగండ హైస్కూల్ హెచ్‌ఎం జి.కనకదుర్గను వెంటనే బదిలీ చేయాలంటూ కో ఆప్షన్ సభ్యులు, హైస్కూల్ డోనర్ పినిశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం హైస్కూల్ ప్రాంగణంలో సర్పంచ్‌లు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు, ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. హెచ్‌ఎం నిరంకుశత్వ సమాధానం మితిమీరిందని ఆరోపించారు. గతంలో హెచ్‌ఎం వేధింపులకు టీచర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగినా సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ముంగండ స్థానిక నాయకులు కుసుమ వెంకటేశ్వర రావు, పోతవరం సర్పంచ్ వడలి కొండయ్య, ఎస్‌ఎంసి సభ్యులు, స్థానికులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. దీక్షా శిబిరం వద్దకు డివైఎస్‌పి పి.రామలక్ష్మణ మూర్తి, ఎంఇఒకోన హెలీనా, ఎస్ఐ బి.శివకష్ణ, దీక్ష చేపట్టిన వారితో చర్చలు జరిపారు. దీక్షకు సంఘీభావం తెలిపిన వారిలో చెరుకూరి గోపి, ముక్కామల సూరిబాబు, తెలగారెడ్డి విజయకృష్ణ, చప్పిడి నాగబాబు, గోసంగి ప్రసాద్, షేక్ బహదూర్, పెచ్చెట్టి రెడ్డి, విత్తనాల కళ్యాణ్, మట్టపర్తి యల్లేశ్వరావు, విత్తనాల ఎర్ర శ్రీను, పెచ్చెట్టి సాయి, తదితరులు ఉన్నారు.

వేసవి సెలవులు అనంతరం నూతన హెచ్‌ఎంకు బాధ్యతలు

పి.గన్నవరం ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ దీక్ష చేపట్టిన వారితో ఫోన్లో మాట్లాడుతూ వేసవి శెలవులు అనంతరం స్కూల్ రీ ఓపెనింగ్ వచ్చేసరికి ఆమెను బదిలీ చేయించి నూతన హెచ్‌ఎం కు బాధ్యతలు అప్పగిస్తానని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు.


పరిశీలిస్తున్న ఎంపిడిఒ రాజు

రహదారి ఆక్రమణల తొలగింపునకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

ఆర్‌అండ్‌బి రహదారిగా ఉన్న మండలంలోని చొప్పెల్ల ప్రధాన రహదారి ఆక్రమణలు తొలగింపుకు చర్యలు చేపట్టినట్లు ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒ, ఎంపిడిఒ ఎ.రాజు అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పంచాయతీ కార్యదర్శి మల్లిడి వెంకటరెడ్డితో కలిసి జెసిబి సాయంతో జరుగుతున్న ఆక్రమణల తొలగింపులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన ప్రధాన రహదారులను ఆక్రమించడం నేరమన్నారు. రోడ్డు పక్కన నివాసాలు ఉండే వారు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకొని ఇల్లు నిర్మాణాలు చేసుకోవాలన్నారు. నిబం ధనలు ఎవ్వరూ అతిక్రమించవద్దని, అలా పాల్పడే వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రామ ప్రధాన వీధులు విశాలంగా ఉంటే ట్రాఫిక్ అంతరా యాలు వంటి పలు ఇబ్బందులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది శ్రీని వాస్, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - మామిడికుదురు

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సర్పంచ్ తెల్లగా రెడ్డి సూర్య ప్రకాశరావు అన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాలలో భాగంగా మంగళవారం పాశర్లపూడిలంకలో సర్పంచ్, ఎంపిటిసి ల అధ్యక్షతన పౌష్టికాహార పక్షోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాలు బిడ్డకు పరిపూర్ణ ఆరోగ్యంతో పాటు అద్భుతంగా పనిచేస్తాయన్నారు. అలాగే గర్భిణు లు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం మూలంగా వివిధ వ్యాధులను దూరం చేయవచ్చన్నారు. గర్భిణులు, బాలింతలు తినే ఆహారంలో చిరుధాన్యాలు చేర్చుకోవాలని తెలిపారు ప్రసవ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ముర్రుపాలు గురించి, ఆరు నెలలపాటు తప్పకుండా తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు చెరుకూరి పార్వతి దేవి, చెరుకూరి సత్తిబాబు,అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



గర్భిణులకు పోషకాహారం అందజేస్తున్న సర్పంచ్

పర్యావరణ పరిరక్షణపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని నల్లూరు జడ్‌పి ఉన్నత పాఠశాలలో మంగళవారం శ్రమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ధరిత్రి దినోత్సవం, స్కూల్ ఎన్రోల్మెంట్ సందర్భంగా విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగం గా నల్లూరు గ్రామంలో పర్యావరణ పరిరక్షణ పై ఈ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం సిహెచ్.రామలక్ష్మి మాట్లా డుతూ భూమిని రక్షించు కోకపోవడం వల్ల అనేక రకాల విపత్తులు జరుగు తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మన ధరిత్రి రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. శ్రమ కోఆర్డినేటర్ బి.నాగేశ్వరి మాట్లాడుతూ ధరిత్రి రక్షించుకోవాలంటే ప్లాస్టిక్ నిషేధించడం, మొక్కలను పెంచడం వల్ల పర్యావరణం కాలుష్యం తగ్గించి రేపటి తరానికి బాటలు వేయాలన్నారు. ప్రభుత్వపాఠశాలలో కల్పిస్తున్న మౌలిక వసతులు, బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని, చదువు వల్ల కలిగే ప్రయోజనాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రామలక్ష్మి , శ్రమ కోఆర్డినేటర్ నాగేశ్వరి, ఉపాధ్యాయ సిబ్బంది , శ్రమ స్వచ్ఛంద సంస్థటీం సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


నల్లూరులో పర్యావరణ పరిరక్షణపై ర్యాలీలో

వైద్యశిబిరాలతో ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు వైద్య శిబిరాలు దోహదపడతాయని సర్పంచ్ గ్రామ సర్పంచ్ తోట భవాని, వెంకటేశ్వర్లు తెలిపారు. ఎల్.వి ప్రసాద్ కంటి వైద్యశాల కపిలేశ్వరపురం వారి ఆధ్వర్యంలో మండలంలోని సంధిపూడిలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్య బృందం సుమారుగా 103 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 20 మందికి మెరుగైన చికిత్సలు అవసరంగా గుర్తించి,10 మందిని చికిత్స నిమిత్తం కంటి వైద్యశాలకు తరలించారు. అనంతరం ఉచితంగా కళ్ళజోళ్లు, కంటి అరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వీర్రాజు, సచివాలయ సిబ్బంది, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

ధ్రువపత్రాల అందజేత

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని మాచర లో పిఎంశ్రీ పాఠశాలలోని వృత్తి విద్య లో భాగంగా 12 రోజులపాటు ఇంటర్న్ షిప్ శిక్షణ పొందిన మాచర జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థినులకు మంగళవారం హెచ్‌ఎం రమాదేవి వత్తి విద్యా ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రమాదేవి మాట్లాడుతూ పిఎంశ్రీ కి ఎంపికయిన మాచర ఉన్నత పాఠశాలలోని వత్తి విద్య పై శిక్షణ పొందిన అనంతరం 12 రోజులు ఇంటర్న్ షిప్ నిర్వహించి ధ్రువ పత్రాలు అందజేశామన్నారు. ఈ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వృత్తి విద్యా శిక్షకురాలు లలిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాచరలో ధ్రువపత్రాలు అందుకుంటున్న విద్యార్థినులు

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

ఉపాధి హామీ నిధులతో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఉపాధి హామీ చట్టం సహాయ సంచాలకులు జి.మల్లికార్జునరావు అన్నారు. పి.గన్నవరం మండలం లంకల గన్నవరం పంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామ పెద్దలకు, ఉపాధి హామీ మేట్లకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామా లలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు పరిశీలించి, కూలీల వసతులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ సిహెచ్.లక్ష్మీ నారాయణ, సిబ్బంది ఉన్నారు.


పనులను పరిశీలిస్తున్న ఉపాధి హామీ సంచాలకులు, ఎపిఒలు

అభివృద్ధి పనులకు ప్రణాళిక

ప్రజాశక్తి - రామచంద్రపురం

అభివృద్ధి పనులు గుర్తించి వాటిని అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అన్నారు. పట్టణ మున్సిపల్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఆమె అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో 3వ వార్డ్‌లో పలు అభివద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నాయుడు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న నాయుడుని సన్మానించి పలువురు అభినందనలు తెలిపారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ శ్రీదేవి

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సంక్షిప్త వార్తలు

నేరాలు ఘోరాలు

సారా విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన కోమలి సతీష్ అనే వ్యక్తి నాటు సారా విక్రయిస్తుండగా మంగళవారం ఎక్సైజ్ సిఐ కె. కాత్యాయిని తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సతీష్ ను అదుపులో తీసుకుని అతని వద్ద నుంచి 40 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నిందితుని రాజోలు కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎక్సైజ్ సిఐ తెలిపారు.

క్వారీ లారీ దగ్ధం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని తూర్పు లక్ష్మీపురం గ్రామ సమీపంలో మంగళవారం హైపవర్ విద్యుత్ వైర్లు తగిలి క్వారీ లారీ దగ్ధమయింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం..పంట పొలాల్లోకి పుంత రోడ్డు నిర్మాణ నిమిత్తం మట్టిని ఆన్‌లోడ్ చేసే క్రమంలో లారీకి ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తాగడంతో మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని పసికట్టిన డ్రైవర్, క్లీనర్ దిగి తమ ప్రాణాలను కాపాడుకున్నారు. ఈ ప్రమాదంలో లారీ పూర్తిగా దగ్ధమైంది.

పుష్కర ఘాట్ వద్ద శిశువు మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి పుష్కర ఘాట్ వద్ద శిశువు మృతదేహం పడి ఉంది. రేవులో ప్రజలు నడిచే దారి పక్కన గొయ్యిలో గుడ్డ చుట్టి ఉన్న ఈ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులు సమాచారం ఇచ్చారు. కొవ్వూరు రూరల్ సిఐ విజయబాబు, తాళ్లపూడి ఎస్ఐ చక్రారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ముద్దె ఆ ప్రాంతాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. సిఐ ఆదేశాల మేరకు శవపరీక్ష కోసం శిశువు మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై స్థానిక ఆసుపత్రుల్లో పోలీసులు విచారణ చేపట్టారు. రెండు రోజుల క్రితం గోపాలపురం మండలం ప్రగడపల్లికి చెందిన మహిళ పురుడు పోసుకోవడానికి వచ్చిందని డాక్టర్ అశోక్ పోలీసులకు తెలిపారు. కడుపులోనే బిడ్డ చనిపోయిందని, ఆపరేషన్ చేసి బిడ్డను తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. ఆ బిడ్డను తామే ఖననం చేసుకుంటామని తల్లిదండ్రులు తీసుకువెళ్లిపోయారని డాక్టర్ తెలిపారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పెరవలి

మనస్థాపానికి గురై పురుగుల మందు తాగిని ముక్కామల గ్రామానికి చెందిన కమాడి ధర్మారావు(40) మంగళవారం మృతి చెందాడు. ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు ధర్మారావు తాపీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల తెలిసిన అబ్బాయితో తన కుమార్తెకు పెళ్లి సంబంధం కుదిర్చాడు. ఈ విషయంలో భార్యతో వివాదం నెలకొంది. దీంతో మన స్థాపానికి గురై ఈ నెల 20న పురుగుల మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని తణుకు పిహెచ్‌సికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో ఈ నెల 21న మృతి చెందాడు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

పామాయిల్ తోట దగ్ధం

ప్రజాశక్తి - గోపాలపురం

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో పామాయిల్ తోట దగ్ధమైంది. అందులో వేసిన అంతర పంటలు పూరిగా కాలిబూడిదవ్వడంతో సుమారు రూ.లక్షల వరకూ ఆస్తినష్టం సంభవించింది. బాధిత రైతు పోతుల రాజేష్‌రెడ్డి, ఫైర్ అధికారి అబ్రహాం తెలిపిన వివరాల మేరకు గోపాలపురం శివారులో రాజేష్ రెడ్డికి చెందిన 2.5 ఎకరాల్లో పామాయిల్ తోట వేశాడు. అందులో అంతర పంటలుగా అరటి, వక్క తోటలు వేశాడు. ఆ తోటలకు నీరు అందించేందుకు డ్రిప్పు ఏర్పాటు చేశాడు. మధ్యాహ్న ప్రాంతంలో పామాయిల్ తోటలో నుంచి వెళ్లిన విద్యుత్ వైర్లు కారణంగా షార్ట్ సర్క్యూట్ జరిగి మంటల చెలరేగాయి. వెంటనే జంగారెడ్డిగూడెం ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా హుటాహుటిన ఫైర్ వాహనం వచ్చి మంటలను అదుపు చేసింది. అప్పటికే పామాయిల్, అరటి, వక్కపొడి, డ్రిప్పు పైపులు కాలిపోయినట్లు రైతు తెలిపాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు.

కోడి పందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని కొడవలి గ్రామ శివారులో నిర్వహిస్తున్న కోడిపందేలాపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో రెండు కోడిపుంజులు, రూ.67,320 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

మంత్రికి భవన నిర్మాణ కార్మికుల వినతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డ్ ను పునరుద్ధరించాలని కార్మికులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల హామీ ప్రకారం మెమో 1214 ని రద్దు చేస్తామని బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో సైతం పొందుపరిచారని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డ్ ను పునరుద్ధరించాలని, గతంలో శాంక్షన్ చేసి పెండింగ్‌లో ఉంచిన క్లైమ్ లకు వెంటనే నిధులు చెల్లించాలని, కార్మికుల సంక్షేమ పథకాల అమలు కోసం ఉద్దేశించి వసూలు చేసిన నిధులను కార్మికుల సంక్షేమానికి మాత్రమే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అక్రమంగా తీసుకున్న వెల్ఫేర్ బోర్డు నిధులను తక్షణమే తిరిగి చెల్లించాలని వినతి పత్రంలో కోరారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను రెండు నెల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నూకల బలరాం, జి.దుర్గాప్రసాద్, సిఐటియు మండల కన్వీనర్ ఎం. దుర్గ వ్వ, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా గౌరవ అధ్యక్షులు పిండి కాశి దాసు, అధ్యక్షులు విప్పర్తి మోహన్ రావు, గంధం నారాయణమూర్తి, నల్లి కిరణ్ కుమార్, కుంపట్ల నాగేశ్వరరావు, ముర్కొండ రాజు, రావూరి నాగ్ శ్రీరావు, కుంపట్ల బుజ్జి, గోవింద్, బ్రహ్మాజీ, పిండి ప్రసాద్, కామిరెడ్డి రుద్రమూర్తి, శివ, గౌరీ శంకర్, గంజా సత్తిబాబు, వాకపల్లి వెంకటేశ్వరరావు, ఇళ్ల సత్యప్రసాద్, తెల్లా రెడ్డి సత్తిబాబు, తాతారెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



మంత్రి సుభాష్ కు వినతి పత్రం అందిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షునిగా చింతపల్లి అజయ్‌కుమార్



అజయ్‌కుమార్ అధ్యక్షులు



డి.వెంకటేశ్వరరావు కార్యదర్శి



చిన్న వెంకటేశ్వర రావు కోశాధికారి

ప్రజాశక్తి - అమలాపురం

ప్రతిష్టాత్మకమైన అమలాపురం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది చింతపల్లి అజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన ఎన్నికను ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సీనియర్ న్యాయవాధి కె.సత్యనారాయణ ప్రకటించారు. అమలాపురం బార్ అసోసియేషన్లో సీనియర్ న్యాయవాది అయిన చింతపల్లి అజయ్ కుమార్ 1988 ఏప్రిల్ నుంచి అమలాపురం బార్ అసోసియేషన్‌లో చేరి అమలాపురం, ముమ్మిడివరం తదితర కోర్టులలో న్యాయ సేవలు అందించుచున్నారు. 1997 నుంచి 2024 వరకూ ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు అసెస్టెంట్ గవర్నమెంటు ప్లీడరుగా న్యాయపరమైన విధులు నిర్విర్తిస్తూ అదనపు బాధ్యతలుగా అదే కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాధ్యతలు నిర్విర్తించారు. 2002, 2004 సంవత్సరం. వరకూ ముమ్మిడివరం న్యాయవాదుల సంఘం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైనారు. 2016 నుంచి 2020 వరకూ అమలాపురం 2వ అదనపు జిల్లా కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వర్తించారు. ఈయనతో బాటు న్యాయవాదులు యాలంగి సత్యనారాయణ ఉపాధ్యక్షలుగాను, దొమ్మేటి వెంకటేశ్వరరావు జనరల్ సెక్రటరీగాను, నందెపు చిన వెంకటేశ్వరరావు కోశాధికారిగా, పి. వీరభద్ర రావు కార్యదర్శిగా, కె.శశిధర్ సాయిరామ్ గ్రంథాలయ కార్యదర్శిగా, బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సీనియర్ న్యాయవాధులు నల్లా ప్రభాకరరావు, మహమ్మద్ ఆజామ్, అడపా వెంకట సత్యప్రసాద్, కాట్రు సూర్య చంద్ర మోహన్, వైవియస్ యస్ఎన్.ప్రసాద్, నడింపల్లి సీతారామరాజు, కళా వెంకట్రావు, అబ్బిరెడ్డి సురేష్, కెవివి.శ్రీనివాసరావు, బి. శ్రీలత, పివి.ఆనంద ప్రసాద్, యల్‌బి.సత్యనారాయణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి సీనియర్ న్యాయవాధి కె. సత్యనారాయణ ప్రకటించారు.



పాఠశాల లో వార్షికోత్సవ వేడుకలలో ఎంపిపి, సర్పంచ్ తదితరులు

క్రమశిక్షణతో గుణాత్మక విద్య

ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విలువలు క్రమశిక్షణతో గుణాత్మక విద్య అందించబడుతుందని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట నాగమల్లి చెట్టు వద్ద ప్రాథమిక పాఠశాల మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగాబత్తుల శాంతా కుమారి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సాహించాలన్నారు. ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్‌లు మాట్లాడుతూ అత్యధిక సంఖ్యలో 85 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలను మోడల్ పాఠశాలగా ఎంపిక చేశారన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. అదే విధంగా నందంపూడి ప్రాథమిక పాఠశాలలో స్కూల్ కమిటీ ఛైర్మన్ బి.మోజన్ అధ్యక్షతన గ్రాడ్యుయేషన్ డే జరిపారు. ఈ సందర్భంగా టిడిపి గ్రామశాఖ అధ్యక్షులు కేతా అర్జునుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్యను అందించేందుకు తల్లిదండ్రులు ముందుండి ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్ దిగుమర్తి లక్ష్మి, సిఆర్‌పి వెంకటేష్, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



కపిలేశ్వరంలో నూతన కార్యదర్శి మోహన్‌ను సన్మానిస్తున్న ఎంఎల్ఎ జోగేశ్వరరావు

ఈశ్వరరావుకు ఘన సన్మానం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ఎపి ఎన్‌జిజిఒ అసోసియేషన్ మండపేట యూనిట్ నూతన కార్యదర్శిగా కో ఆప్షన్ ద్వారా ఎంపికైన ఆర్ ఎంవివిఎన్.ఈశ్వరరావు(మోహన్) ను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు జిత్తుగ మల్లికార్జునుడు ఆధ్వర్యంలో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు నూతన కార్యదర్శి మోహన్ ను పూలమాలలతో, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రత్నకుమారి, తహశీల్దార్ చిన్నారావు, సిడిపిఒ గజలక్ష్మి, ఐకెపి ఎపిఎం కె.కృష్ణకుమారి, ఎఒ కెవిఎన్ రమేష్ కుమార్, కార్యదర్శులు కె.శివ చక్రవర్తి, కామేశ్వరరావు, సత్తిబాబు, తదితరులు, వివిధ శాఖల ఉద్యోగులు, పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులతో సమావేశమైన ఎంపీ హరీష్

ప్రజాశక్తి - అమలాపురం

ఎపి సిఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్ వాల్,తో, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయాల్‌తో కీలక సమావేశాలు నిర్వమించారు. ఈ సమావేశాల్లో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాదుర్ పాల్గొన్నారు. గంటకు పైగా జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, పునర్నిర్మాణానికి కేంద్రం నుండి కావాల్సిన సహాయ, సహకారాల గురించి ప్రధానంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్ర శేఖర్, టిడిపి పార్లమెంటరీ నేత లావు శ్రీకష్ణ దేవరాయలు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి మంత్రి సుభాష్ సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

నియోజవర్గం అన్నాయిపేట గ్రామానికి చెంది, రెండు కాళ్లు కోల్పోయిన మహిళ ముద్దా మంగ కు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.20 వేలు ఆర్థిక సహాయం చేశారు. రెండు కాళ్లు కోల్పోయి నడవలేని స్థితిలో మంచానికే పరిమితమైన విషయం తెలుసుకుని మంత్రి మంగళవారంఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా బాలాంతరం గ్రామంలో దార్ల శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదం గురికవడంతో అతనికి రూ.10 వేల సాయం అందించారు. అదేవిధంగా ఎర్రపోతవరానికి చెందిన వాసంశెట్టి గౌతమి అనే విద్యార్థిని ప్రోత్సహిస్తూ రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట టిడిపి నాయకులు ఉన్నారు.

చోడవరంలో అంబేద్కర్ జయంతి

భారత రాజ్యాంగ నిర్మాత, పేదల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ, అసమానతలు లేని సమాజాన్ని నిర్మిద్దామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. మంగళవారం రామచంద్రపురం నియోజవర్గంలోని చోడవరం గ్రామంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలో మంత్రి పాల్గొన్నారు.



గోపవరంలో చేపట్టిన ఫాగింగ్ ను పరిశీలిస్తున్న సర్పంచ్ బుల్లియ్య

గోపవరంలో దోమల నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గోపవరంలో దోమల బెడద విపరీతంగా ఉన్న కారణంగా వాటిని నిర్మూలించేందుకు చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ కుంచే బుల్లియ్య (బాబాయ్) తెలిపారు. గోపవరంలో మంగళవారం దోమల నిర్మూలనకు పంచాయతీ కార్మికులు ఫాగింగ్ మిషన్ ద్వారా దోమల నివారణ మందును వెదజల్లారు. దోమల నిర్మూలనకు చేపడుతున్న పనులను సర్పంచ్ బుల్లియ్య పరిశీలించారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకూడదని సర్పంచ్ సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి.బాల బాలాజీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

24న బాణసంచా వేలం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎటువంటి అనుమతి పత్రాలు లేని అక్రమంగా నిల్వ ఉంచిన బాణసంచాను తాండవపల్లి గ్రామం శెట్టిపల్లి లో గుత్తుల ఏడుకొండల స్వామి షెడ్డు వద్ద ఈనెల 24న వేలం వేస్తున్నట్లు అమలాపురం తాలూకా ఎస్ఐ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 29న తాలూకా ఎస్ఐ ఆధ్వర్యంలో జరిగిన దాడులలో అమలాపురం మండలం నడిపూడి గ్రామం పెద్ద వీధి అరిగెల నటరాజు పెంకుటింట్లో రూ.1,69,650 విలువచేసే బాణసంచా అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. ఈ బాణసంచా ను స్వాధీనం చేసుకొని తాలూకా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ బాణసంచా కు సంబంధించి పబ్లిక్ ఆప్షన్ నిర్వహించాలని అమలాపురం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారు తెలియపరిచారు. ఈ మేరకు అమలాపురం మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ తాలూకా ఎస్ఐలు కలిసి వేలం నిర్వహించాలని నిర్ణయించారు. సంబంధిత అనుమతి పత్రాలు, తయారీ విక్రయాలకు సంబంధించిన పత్రాలు కలిగిన వారు ఈనెల 24న జరుగు వేలంలో పాల్గొనాల్సిందిగా తెలియజేశారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి కోరారు. విలసవిల్లి పంచాయతీ పరిధిలోని సుమారు 950 కుటుంబాలు గ్రామ పంచాయతీకి పన్ను చెల్లిస్తున్నారు. ఆ కుటుంబాలకు మంగళవారం సర్పంచ్ ఊర్మిళదేవి తడి,పొడి చెత్త వేసేందుకు రెండేసి ప్లాస్టిక్ టబ్‌లను అందజేశారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, మెండి శ్రీను, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్ అన్నారు. పుల్లేటికుర్రులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళ వారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎఒ సిహెచ్‌డి.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

సినీ నటుడు కెవి.ప్రదీప్

ప్రజాశక్తి - రాజోలు

పిల్లల సర్వతో ముఖాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని ప్రముఖ వక్త, సినీ నటుడు కె.వి.ప్రదీప్ పేర్కొన్నారు. ప్రజల మానసిక వికాసానికి జాతీయ స్థాయిలో నిరంతరం కృషి చేస్తున్న స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8 ఎలిమెంట్స్ ఆఫ్ వెల్నెస్ కార్యక్రమాన్ని ఫ్రైడ్ ఉత్సవ్ పేరుతో వివేకానంద స్కూల్ వార్షికోత్సవం నిర్వహించారు. సినీ నటుడు కె.వి.ప్రదీప్, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫౌండర్ ఈదా శామ్యూల్ రెడ్డి, జాతీయ కమిటీ అధ్యక్షురాలు డి.చంద్రికరెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ వివేకానంద ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విశ్వేశ్వరాయపురం గ్రామ సర్పంచ్ హెలీన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విలువలతో కూడిన అంశాలను పిల్లలకు నేర్పించాలన్నారు. అదే విధంగా మంచి మానసిక ఆరోగ్యం విద్యార్థుల లో పెంపొందించడం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈదా శామ్యూల్ రెడ్డి మాట్లాడుతూ ఒక వ్యక్తి సంపూర్ణ మానసిక ఆరోగ్యం పెంపొందించేందుకు 8 అంశాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచే వీటిపై తర్ఫీదు ఇచ్చేందుకే 8 ఎలిమెంట్స్ ప్రోగ్రాం కార్యక్రమానికి రూపకల్పన చేశామన్నారు. ఈరోజు 8 ఎలిమెంట్స్ ప్రోగ్రాం ను వివేకానంద పాఠశాల లో ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తు లో అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రముఖ సినీ నటుడు మోటివేషన్ స్పీకర్.ప్రదీప్‌ను, ఫౌండేషన్ ఛైర్మన్ ఈదా శామ్యూల్ రెడ్డి, యోగా గురువు పతంజలి శ్రీనివాస్, మలికిపురం ఎంపిపి ఎం.సత్య వాణి, 1ఎం 1బి స్టేట్ ఇంచార్జి కె.సాగర్, బీర అశోక్ లను స్కూల్ కరెస్పాండంట్ పివివి.వర ప్రసాద్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మలికిపురం గ్రామ సర్పంచ్ జి.రాజ్యలక్ష్మి, బోనం రాజు, నల్లి శివ, ఫిలిప్ రాజు, మధురాజు, జేసురత్నం, స్కూల్ అడ్వైసర్ యన్ .రమేష్ బాబు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వివేకానంద స్కూల్ వార్షికోత్సవం పాల్గొన్న ప్రదీప్



మొక్కలు నాటుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని దీప్తి విద్యాసంస్థల కరస్పాండెంట్ డి వి వి సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా నగరం సాయి దీప్తి కళాశాలలో జాతీయ సేవా పథకం విద్యార్థులు మంగళవారం మొక్కలు నాటారు. పరిసరాల్లో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గుతాయని వాతావరణ సమతుల్యత అయి వర్షాలు కురుస్తాయని ప్రిన్సిపల్ జక్కంపూడి శివప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసంసెట్టి నాగరాజు, అడబాల ఈశ్వరరావు, కడలి మురళి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శాంతి స్కూల్లో మాతృమాత

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

స్థానిక శాంతి స్కూల్ లో మంగళవారం మాతృమాత, మాతృభూమి, మాతృభాష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శివాని ప్రయివేటు లిమిటెడ్ వరల్డ్ రికార్డు హోల్డర్, ఇంటర్నేషనల్ యూత్ ఐకాన్ అవార్డు గ్రహీత డాక్టర్ చిక్కం సాంబశివరావు పాల్గొని మాట్లాడారు. నవమాసాలు మోసి జన్మనిచ్చిన తల్లి గురించి భూమి గొప్పతనం భాష విలువలను గురించి తెలిపారు. తల్లిదండ్రులు గొప్పవారని వారిని ఎలా గౌరవించాలో వివరించారు. తల్లిదండ్రుల మాటకు విలువనిచ్చి పట్టుదలతో చదివి ఉన్నతులుగా ఎదగాలని కోరారు. వరల్డ్ రికార్డ్ గ్రహీత డాక్టర్ శాంతి స్వరూప్ పిల్లల చేత వారి తల్లులకు పాదాభివందనం చేయించి తల్లులచే పిల్లలకు ఆశీర్వచనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వెంకట సత్య ప్రసాద్, టీచర్లు జయలక్ష్మి, శివరావు, నాగేంద్ర కుమార్, కళ్యాణి, గౌతమ్ గౌడ్,భవాని, డి.లక్ష్మి,దుర్గాదేవి, వనిత, బేబీ, రాజేశ్వరి, సత్యవేణి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ముగిసిన పోషణ్ పక్వాడా

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సిడిపిఒ కార్యాలయం వద్ద పోషణ్ పక్వాడా పక్షోత్సవాలు ముగింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. దీనిలో భాగంగా మంగళ వారం సీమంతాలు, అన్నప్రాసన నిర్వహించారు. ఈసందర్భంగా ముమ్మిడివరం ఐసిడిఎస్ సిడిపిఒ ఐ.విమల మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులకు సంతులిత ఆహారాన్ని అందించి పోషకాహార లోపాన్ని నివారించడమే పోషన్ పక్వాడ్ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. చిన్నారులు, గర్భిణుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించెందుకు ప్రభుత్వం 1000 రోజుల సంరక్షణ, పోషకహారంలో భాగంగా రెండు సంవత్సరాల వరకు పిల్లల పోషణతో పాటు, గర్భిణుల్లో ఒబెసిటి వంటి సమస్యలు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో జివిఎన్.దేవి, సిహెచ్.పల్లవి, జె.మీనాక్షి, ఆకాష్‌తో పాటు అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కపిలేశ్వరపురం : పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసిడిఎస్ సిడిపిఒ ఎ.గజలక్ష్మి అన్నారు. మండపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి లో పోషణ్ పక్వాడా అవగాహన కార్యక్రమాలు ముగింపు సందర్భంగా మంగళవారం కపిలేశ్వరపురం సిడిపిఒ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.

ఘనంగా లెనిన్ 155వ జయంతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

కార్మిక, కర్షక రాజ్యాన్ని స్థాపించిన విఐ.లెనిన్ 155వ జయంతిని ద్రాక్షారామ లో మంగళవారం నిర్వహించారు. ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో, న్యూడెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక కామ్రేడ్ గుర్రాల పరంజ్యోతి స్మారక గ్రంథాలయం వద్ద ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంటపల్లి భీమశంకరం, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు, ఐఎఫ్‌టియు నాయకులు చింతా రాజారెడ్డి, చల్లపూడి పట్టాభి రామయ్య, తవిటికి లక్ష్మణ్, పి.రామకృష్ణ, డి.అప్పారావు, డి.చిన్నబాబు, ఆర్.అప్పారావు, ఆర్. ప్రసాద్ జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి సాయిరాం మృతి తీరని లోటు

ప్రజాశక్తి - రావులపాలెం

జిల్లా పంచాయతీ కార్యదర్శుల, ఉద్యోగ సంఘాల కార్యదర్శి నిమ్మకాయల సాయిరాం అకాల మరణం తీరని లోటని గోపాలపురం గ్రామ సర్పంచ్ సబితి మోహన్ రావు అన్నారు. మంగళవారం గోపాలపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సాయిరాం సంతాప సభ ఏర్పాటుచేశారు. సర్పంచ్ మాట్లాడుతూ సాయిరామ గ్రేడ్1 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ ప్రజల మన్నలను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది రెవిన్యూ సిబ్బంది వైద్య సిబ్బంది తదితరులు పేర్కొన్నారు.

విషజ్వరాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

పల్లెల్లో డెంగ్యూ మలేరియా వంటి విష జ్వరాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ డి.సాయి కిషోర్ అన్నారు. పెదపల్ల పిహెచ్‌సి వద్ద మంగళవారం ఆయన వైద్య సిబ్బందితో కలిసి ప్రత్యేక పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రాజా అక్కుల, సిహెచ్ఒ ఎంఎస్ ఎన్.రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్.వెంకటేశ్వరరావు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.